# GLOBAL TELUGU CHRISTIAN MINISTRIES

Founder & President



Apo. Rev. Dr. Livingston Gadde

# NEWS LETTER

Co - Founders



Dr. David Chigurupati



Rev. Dr. Joseph Paturi
Vice - President

For Private Circulation only

January - April 2018


మిత్రమా,




రెవ. ప్రియనాథ్ రూఫస్
ఎక్సేక్యుటివ్ డిరెక్టర్, జీటీసీయెం


విజయోత్సవపు ఊరేగింపులో పాల్గొని మనకు పామ్ సండే, పేషన్ వీక్, గుడ్ ఫ్రైడే, ఈస్టర్ సెలెబ్రేషన్స్ యిచ్చిన దేవుని నామంలో మీకు ఈస్టర్ శుభాలు. ఈ కార్యక్రమాలు మనందర్నీ బిజీగానే వుంచుతోన్నాయ్. అలానే లెంట్ ప్రార్థనలు కూడా చాలా సంఘాల్లో బానే జరుగుతోన్నాయ్. ఈ బిజీ స్కెడ్యూల్లో మన సంఘాల కార్యక్రమాలు జరుపు కొంటూనే దైవసేవకులు మనసులో మెసేజెస్ ప్రిపేర్ చేసుకొంటూ వున్నారు.

**1. పామ్ సండే:** దేవుడు కుమారునిగానూ, యేసుగానూ వచ్చాడు. యేసు అనగా రక్షకుడని అర్థం. ఆయన పేరు యేసు. క్రీస్తు అనేది నామం కాదు. టైటిల్. క్రైస్తవులకు యేసే క్రీస్తని తెలుసు గాబట్టి యేసుక్రీస్తని జనరలైజ్డ్‌గా వాడుతోన్నాం. క్రీస్తు అనగా అభిషిక్తుడు. రాజుగా, యాజకునిగా అభిషిక్తుడు. ఆ రాజుగా అభిషిక్తుడైనవాడే మెస్సీయ. యూదులకు ఇంకా మెస్సీయా రాలేదు. మనకూ అంతే! యేసుగా వచ్చి రక్షణ కార్యాన్ని సంపూర్తి చేసినవాడు మరలా రావాలి క్రీస్తుగా! అంటే మెస్సీయగా యేసు మరలా రావాలి. రక్షకునిగా వచ్చిన యేసు గార్ధభారోహణుడు మాత్రమే కాగలడు. క్రీస్తుగా, మెస్సీయగా వచ్చువాడు మాత్రమే అశ్వారోహణుడవుతాడు. అంచేత భూమిమీద దేవకుమారుని చరిత్రలో యేసు అనే ప్రధమాంకంలో ఆయన గార్ధభారోహణుడు కావడమే సమంజసం.

ప్రకటన 19:11-14 వచనాల్లో ఆయన రాజుగా, న్యాయాధిపతిగా వస్తూన్నాడు గనక ఆయన తలమీద కిరీటం వుంది. శత్రువుల మీద పగతీర్చుకొనే యుద్ధ శూరుడు గనక రక్తంలో ముంచబడిన వస్త్రం ధరించుకొన్నాడు, అశ్వారోహణుడయ్యాడు. దైవకుమారుని యేసత్వం ముగిసిపోయింది. ఇక రానైయున్నది క్రీస్తత్వం. యేడేళ్ళ వివాహపు విందు తర్వాత సంభవింపబోవు ఆ ఘటన కోసం మనం వేచివున్నాం. అనేకులను సిద్ధం చేయడానికి అవకాశం కలిగి వున్నాం. యెవరైనా మేం సిద్ధంగాలేమన్నా, ఎవర్నీ ఇంకా సిద్ధం చేయలేదన్నా తప్పనిసరిగా శిక్షార్హులు కాకుండు నిమిత్తం సిద్ధపడాలి; సిద్ధపర్చాలి. ఆశతో కనిపెడదాం.

**2. గుడ్ ఫ్రైడే:** రక్షకుడైన యేసు ఎన్నుకొన్న, ఎన్నుకొనవలసిన విమోచనా ప్రక్రియ సిలువమరణమే! అందుచేత యేసు సిలువకే అర్హుడు. పాపిగా కాకుండా మనందరి పాపంగా మారిన యేసు సిలువ వేయబడాల్సిందే. మానవ పాప విమోచనార్థం యేసుకు సిలువ తప్ప వేరే గత్యంతరం లేదు. పాపం నుండి విమోచన జరగాలంటే రక్తాన్ని కార్చి మరణించాలి. యేసుకు గుడ్ ఫ్రైడేని మించిన ప్రత్యామ్నాయం లేదు.

**3. ఈస్టర్:** "కడపట నశింపజేయబడు శత్రువు మరణము" 1 కొరింథీ 15:26. మరణం జయింపబడక పోతే పునరుత్థానం ప్రసక్తే వుండదు. యేసు మరణాన్ని జయించి పునరుత్థానుడయ్యాడు కనక మనం కూడా యేసులానే చనిపోయి, మరలా శరీరధారులమై ఈ భూమ్మీద బ్రతకాలి. దీన్నే పునరుత్థానం అన్నాం. ఈ సత్యాన్ని యోబు పర్ఫెక్ట్‌గా ప్రవచించాడు: 1."అయితే నా విమోచకుడు సజీవుడనియు, తరువాత ఆయన భూమిమీద నిలుచుననియు నేనెరుగుదును." 2. "ఈలాగు నా చర్మము చీకిపోయిన తరువాత శరీరముతో నేను దేవుని చూచెదను" యోబు 19:25, 26. అంటే మనం పొందబోయేది బోత్ స్పిరిచ్యువల్ అండ్ ఫిజికల్ రిజరక్షన్.

యేసు లాంటి ఈస్టర్ అనుభవం కొరకు ఆశతో నీవూ, నేనూ ఎదురుచూడాలి.

ఈ కార్యక్రమాలు పూర్తిచేసుకొన్నాక మనకు దేవుడిచ్చిన మన ప్రాథమిక బాధ్యతల్లోనికి తిరిగి ఉద్యమిద్దాం.

**ఈస్టర్ శుభాలతో ...** ప్రియనాథ్ రూఫస్

# ఫార్ ఈస్ట్ కాంటినెంటల్ కాన్ఫరెన్సెస్ - గోల్డ్ కోస్ట్ (ఆస్ట్రేలియా) & ఆక్లండ్ (న్యూజీలాండ్)

“ ఏ థింగ్ ఆఫ్ బ్యూటీ ఈజ్ ఏ జోయ్ ఫర్ ఎవర్” అన్నాడు రొమాంటిక్ పోయెట్ జాన్ కీట్స్. ఆస్ట్రేలియా, న్యూజీలాండ్ పర్యటన ముగించుకొని వచ్చి మూడు వారాలైనా ఆస్ట్రేలియా, న్యూజీలాండ్ మెమొరీస్ మనసు గూటినుండి బయటికి రానంటున్నాయి. కారణం – 1. ‘ఫార్ ఈస్ట్ కాంటినెంటల్ కాన్ఫరెన్సెస్’ అంత బాగా జరిగాయి. 2. ఆ రెండు దేశాలూ, ప్రాముఖ్యంగా న్యూజీలాండ్ కేవలం దేవుని ఈస్థెటిక్ సెన్స్ ప్రదర్శన కొరకే సృష్టింపబడ్డయేమోనన్నంత అందంగా వున్నాయ్.

కోఆర్డినేటర్స్ ఇరువురూ తమ శాయశక్తులా శ్రమించారు. వారి కష్టమంతా వెరసి సక్సెస్‌ఫుల్ కాన్ఫరెన్సెస్‌గా ప్రూవ్ కావడానికి వారు ప్రార్థించారు; ఇతరులను ప్రార్థింపజేశారు. చేసిన ప్రయత్నంలో జీవించినట్టుగా హార్ట్ ఎండ్ సోల్ పని చేశారు. జీటీసీయెమ్ వారిరువురికీ శుభాలూ, అభినందనలూ, ఆశీస్సులూ, కృతజ్ఞతలూ తెలియజేస్తోంది. గోల్డ్ కోస్ట్ (ఆస్ట్రేలియా) లో బ్రదర్ చార్ల్స్ నల్లిమెల్లి, ఆక్లండ్ (న్యూజీలాండ్) లో బ్రదర్ పీటర్ పాల్ రావెల దేవుడు వారికిచ్చిన బాధ్యతలను చిత్తశుద్ధితో నెరవేర్చారు. వచ్చినవారు లక్కీ ఫోక్స్! “మీరు ఖర్చులు పెట్టుకొంటే మా వంతుగా పనిచేసి పెడతాం” అనే నూతన సైద్ధాంతికా పరమైన అల్ట్రా మోడరన్ క్రిస్టియానిటీ విశ్రుంఖలంగా ప్రబలుతోన్న యీ రోజుల్లో సొంతసొమ్ము ఖర్చుచేసి “నేను కూడా ప్రపంచాగ్నికి సమిధనౌతాను” అన్నారు వీరిరువురూ. మీకు జోహార్లు, డియర్ బ్రదర్స్! మీ మనసెరిగిన దేవుడు వందరెట్లు దీవెనలు దయచేస్తాడనడంలో సందేహం లేదు. “యెహోవా దూతలారా, ఆయన ఆజ్ఞకు లోబడి ఆయన వాక్యము నెరవేర్చు బలశూరులారా, ఆయనను సన్నుతించుడి” కీర్తన 103:20.

న్యూజీలాండ్ వీసాల ప్రక్రియ సస్పెన్స్‌ను క్లైమాక్స్‌కు తీసుకెళ్లింది. ఇక ఈ ట్రిప్ జరగదులే అనుకొన్న సమయంలో ఫెబ్రువరి పధ్నాలుగు తెల్లారి నాలుగ్గంటలకు బ్రదర్ చార్ల్స్ గారు న్యూజీలాండ్‌లో కన్సర్డ్న ఆఫీసర్‌తో నన్ను ఫోన్లో కనెక్ట్ చేశారు. ఇరవయ్యొక్క పనిదినాలు జరిగితేనేకాని వీసాల ప్రక్రియ పూర్తికాదన్నాడాయన. ఆస్ట్రేలియా వెళ్ళాలి గనుక మా పాస్‌పోర్ట్స్ అర్జంట్‌గా పంపేసి, వీసాల తతంగం ముంబాయ్‌లోనే జరిపి ఆస్ట్రేలియాలో వీసా స్టాంపింగ్ ఏర్పాటుచేయమని రిక్వెస్ట్ చేశాను. అవసరమైతే ముంబాయ్ వచ్చి పాస్‌పోర్ట్స్ కలెక్ట్ చేసుకొంటానని చెప్పాను. అయినా ఆ ఆఫీసర్ మాటలనుబట్టి న్యూజీలాండ్ వీసాలు రాకపోయినా పాస్‌పోర్ట్స్ చేతికి చేరే అవకాశం వుందనిపించింది. గనుక కనీసం గోల్డ్‌కోస్టయినా వెళ్తాంలేననే ధైర్యం వచ్చింది. ఉదయం పదకొండు గంటల ఫ్లైట్ కి హైదరాబాద్ వెళ్ళాను. ఫ్లైట్ దిగేటప్పటికి ముంబాయ్ నుండి “మీ పాస్‌పోర్ట్స్ చెన్నై ఆఫీస్‌కు పంపుతోన్నాం. రేపు కలెక్ట్ చేసుకోండి” అని మెయిల్ వచ్చింది. పదిహేనో తేదీ ఉదయం ఫ్లైట్‌కి చెన్నై చేరి సాయంత్రం అయిదున్నరకు పాస్‌పోర్ట్స్ రిసీవ్ చేసుకొన్నాం. తెరిచి చూసే సరికి మా పాస్‌పోర్ట్స్ అన్నీ న్యూజీలాండ్ వీసా స్టాంపింగ్ జరిగివున్నాయ్. ఆశ్చర్యపోయాం. ఆకాశం నుండి అన్నాన్ని కురిపించిన దేవుడు, కేవలం బూరలూదితో కోటగోడలను పడగొట్టిన దేవుడు ఏ కాలమైనా యే స్థితినైనా తన ప్రజలయెడల అసాధ్యాలను సుసాధ్యాలు చేయడంలో ఏమాత్రం వెనుకాడడని గుర్తించి ప్రభువుని స్తుతించి, ఆ రాత్రే పదకొండూయాభైకి బయల్దేరి సింగపూర్ మీదుగా బ్రిస్బేన్‌లో దిగి సరిగ్గా సమయానికి నేరుగా వెన్యూ చేరుకొని కాన్ఫరెన్స్ ఇనాగ్యురల్‌లో పార్టిసిపేట్ చేశాం!

ఫెబ్రువరి 16 నుండి గోల్డ్ కోస్ట్ కాన్ఫరెన్స్ కొరకూ, 23 నుండి 25 వరకు ఆక్లండ్‌లో జరిగిన కాన్ఫరెన్స్ కొరకూ ఏర్పాటుచేయబడిన మూలాంశం: “అర్హమైన పాత్ర” 2 తిమోతీ 2:21. ఈ రెండు కాన్ఫరెన్సెస్ లోనూ జీటీసీయెమ్ వ్యవస్థాపక అధ్యక్షులు అపో. రెవ. డా. లివింగ్‌స్టన్ గారు ఉపన్యసించి ఇనాగ్యురేట్ చేశారు. ఎక్సెక్యుటివ్ డైరెక్టర్ రెవ. ప్రియనాథ్ రూఫస్ గారు జీటీసీయెమ్ దర్శనాన్ని, ఉద్దేశాల్ని వివరించారు. ఈ రెండు కాన్ఫరెన్సెస్ లోనూ “దేవుని ఇంటిలో అర్హమైన పాత్ర” అనే అంశం మీద అపో. రెవ. డా. లివింగ్‌స్టన్ గారు, “పిలువబడిన పిలుపుకు తగినట్టు” అనే అంశం మీద రెవ. డా. జోసఫ్ పాతూరి గారు, “కుమ్మరి – జిగటమన్ను” అనే అంశం మీద బ్రదర్ డా. పి. విజయ కుమార్ గారు (కాకినాడ), “దేవుడు పరిశుద్ధుడు గనుక మీరును పరిశుద్ధులై యుండుడి” అనే అంశం మీద రెవ. డా. బి. సి. పాల్ గారు (హైదరాబాద్), రెవ. ప్రియనాథ్ రూఫస్ గారు ప్రసంగించగా; రెవ. రవి ముసుకు గారు (ఆక్లండ్) “మానవుని సంపూర్ణ కర్తవ్యం” అనే టాపిక్ మీదా, రెవ. జేమ్స్ ఆనంద్ కుమార్ అరినాన గారు (సిడ్నీ) “పరిశుద్ధ పరచుకొనుట” అనే టాపిక్ మీదా, రెవ. ప్రియనాథ్ రూఫస్ గారు “ఉజ్జీవానికి కీలకం” అనే టాపిక్ మీదా సెమినార్స్ తీసుకొన్నారు.

ఇవి గాక వెవ్వేరు ప్రాంతాలనుండి వచ్చిన రాయబారులు యు.ఎస్, కెనడా, ఇండియా, గల్ఫ్, ఆస్ట్రేలియా, న్యూజీలాండ్ తదితర దేశాల్లో పరిచర్యల రిపోర్ట్స్ సమర్పించారు.

చివరి ఆదివారం (ఫెబ్. 25) ఆక్లండ్ చర్చ్ సర్వీస్‌లో రెవ. డా. జోసఫ్ పాతూరి గారు దైవావేశంతో ప్రసంగించినపుడు సుమారు సంఘమంతా ఆల్టర్ కాల్‌కి స్పందించారు. తెల్లవాళ్ళ దేవాలయంలో ఒక తెలుగు సేవకుడు చేసిన ప్రసంగానికి అంత గొప్ప స్పందన కలగడం తెలుగు క్రైస్తవులకందరూ కృతజ్ఞతతో దేవుని స్తుతించాల్సిన సంఘటన!

# FAR EAST CONTINENTAL CONFERENCE - GOLD COAST





















# FAR EAST CONTINENTAL CONFERENCE - AUCKLAND
















రెండు చోట్లా శనివారం జరిగిన 'ఇంటర్నేషనల్ నైట్' కార్యక్రమం అందర్నీ అలరారించింది. అనేక లోకల్ క్రిస్టియన్స్, ఆర్టిస్ట్స్ కూడా పాల్గొన్నారు. గోల్డ్ కోస్ట్ కాన్ఫరెన్స్‌లో ఇద్దరు పార్లమెంట్ మెంబర్స్ – శ్రీ బెర్ట్ వాన్ మానెన్, శ్రీ మార్క్ బూత్మన్‌లు గ్రీటింగ్స్ అందించారు. అలానే ఆక్లండ్ కాన్ఫరెన్స్ రెండో రోజు రెవ. ఆండ్రూ మార్షల్, సీనియర్ పాస్టర్ ఆఫ్ బ్లాక్ హౌస్ బే కమ్యూనిటీ చర్చ్ & నేషనల్ లీడర్ ఆఫ్ అలయన్స్ చర్చ్ ఫ్రేటర్నల్ గ్రీటింగ్స్ చెప్పారు. యూత్ & సండే స్కూల్ పిల్లలు ఈ కార్యక్రమంలో ఆసక్తికరంగా పాల్గొని వారి టాలెంట్‌తో ప్రభువుని స్తుతించారు; పార్టీసిపేట్స్‌ని ఆహ్లాదపరిచారు. ఆ బిడ్డలందరికీ ఆశీస్సులు.

సింగింగ్, ప్రెయిజ్ & వర్షిప్ రెండు చోట్లా ఉజ్జీవకరంగా వుంది. గోల్డ్ కోస్ట్‌లో బ్రదర్ విల్సన్, బ్రదర్ కిరణ్, పాస్టర్ పాల్; ఆక్లండ్‌లో సిస్టర్ ప్రియా, సిస్టర్ ఛారిటీ, బ్రదర్ ప్రీతమ్ ఎండ్ అదర్స్ చాలా స్పిరిట్యువల్‌గా పాడారు. ఆక్లండ్ కోఆర్డినేటర్ బ్రదర్ పీటర్ పాల్ రావెల మంచి మ్యూజిక్ ఆర్టిస్ట్ కావడం వలననేమో వారి సారధ్యంలో లేడీస్ 'కవ్వాలీ' ప్రోగ్రామ్ కూడా ఇచ్చారు. తెలుగు క్రిస్టియన్ సింగింగ్‌లో ఇది అరుదైన బాణీయే! ఈ దేశాల్లో మనవాళ్లలో చాలా మంచి ఆర్టిస్ట్స్ వున్నారనీ, వారికి ప్రభువిచ్చిన తలాంతులు దేవుని మహిమ కొరకు వాడుతున్నారని గుర్తించి ప్రభువును స్తుతించాం. వారికందరికీ ప్రభువుపేరిట వందనాలూ, ఆశీస్సులూ తెలియజేస్తోన్నాం.

ఆస్ట్రేలియా, న్యూజీలాండ్ తెలుగు క్రైస్తవ సహోదరీ సహోదరులు పెద్ద సంఖ్యలో పాల్గోని తమ అభిమానం చాటిచెప్పుకొన్నారు. ఆక్లండ్ కాన్ఫరెన్స్‌లో కోఆర్డినేటర్ బ్రదర్ పీటర్ రావెల గారితోపాటు అన్నింటిలోనూ తోడుగానుండి నడిపించిన రెవ. రవి ముసుకు గార్కి ప్రత్యేక వందనాలు. ఇరువురు కోఆర్డినేటర్స్ సతీమణులూ,బిడ్డలూ ఎంతగానో సహకరించి దేవుని పనిలో తమ ఆసక్తిని కనుపరిచారు. (యెషయా 8:18) దేవాదిదేవుని దీవెనల వర్షం వీరందరిపై క్రుమ్మరింపబడును గాక!

రెండు దేశాల్లోనూ టూర్ చాలా సంతృప్తికరంగా ఏర్పాటుచేయబడింది. అట్టి ఏర్పాట్లు చేసిన కోఆర్డినేటర్స్‌కూ, వారితో సహకరించిన వారికీ కృతజ్ఞతలు. కువైట్ నుండి వచ్చిన రెవ. సునీల్, బ్రదర్ నాగేశ్ అన్ని పనుల్లోనూ విసుగు లేకుండా సహకరించారు. ప్రభువు వారిని దీవించును గాక! రెవ. అనిల్ కిరణ్ గారు వీసా లభించని కారణంగా న్యూజీలాండ్ రాలేకపోయినప్పటికీ గోల్డ్ కోస్ట్ కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.

ఆయాదేశాలనుండి వ్యయప్రయాసలకోర్చి కాన్ఫరెన్స్‌లో ప్రార్థనాపూర్వకంగా పాల్గొన్న జీటీసీయెమ్ బంధుగణానికీ, లోకల్‌గా పాల్గొని జీటీసీయెమ్‌తో తమ పాలిభాగత్వాన్నీ ప్రకటించిన సోదరీ సోదరులకూ అభిమానంతో కృతజ్ఞతలు తెలియపరచుకొంటున్నాను. కాకినాడ నుండి బ్రదర్ విజయ్ కుమార్ గారు కుమారుడూ, కుమార్తె, అల్లునితో వచ్చి గోల్డ్ కోస్ట్ కాన్ఫరెన్స్‌లో ప్రైజ్ & వర్షిప్‌లోనూ, అన్నీ ఏర్పాటుల్లోనూ ఉత్సాహంగా పాల్గొని, సహకరించినందుకు కృతజ్ఞతలు. అలానే బ్రదర్ చార్ల్స్ నల్లిమెల్లి గారి మామగారూ, అత్తగారూ (మిసెస్ & మిస్టర్ విల్లియమ్స్) కూడా కాకినాడ నుండి వచ్చి ఎనభయ్యయిదేళ్లవయస్సులో మధురమైన గాత్రాన్నీ, సంగీతాన్నీ అందించినందుకు అభినందనలూ, వందనాలూ అందిస్తోన్నా.

జీటీసీయెమ్ దర్శనం యెడల మన నాయకుల అకుంఠిత దీక్ష (డెడికేటెడ్ స్పిరిట్) అనేకులను జీటీసీయెమ్ పరిచర్యకు ప్రభావితుల్ని చేసింది. దేవునికి స్తోత్రాలు.

ప్రప్రధమంగా ఓషేనియాలో సిడ్నీ డబ్ల్యూటీసీ కాన్ఫరెన్స్ కోఆర్డినేటర్ బ్రదర్ ఎడ్వర్డ్ ఆలూరి, గోల్డ్ కోస్ట్ ఎఫ్ ఈ సీ సీ కోఆర్డినేటర్ బ్రదర్ చార్ల్స్ నల్లిమెల్లి, ఆక్లండ్ ఎఫ్ ఈ సీ సీ కోఆర్డినేటర్ బ్రదర్ పీటర్ పాల్ రావెల గార్లతో జీటీసీయెమ్ కౌన్సిల్ ఏర్పాటుచేయబడ్డాది. జీటీసీయెమ్ దర్శన నెరవేర్పుకు తగిన విధంగా పనిచేస్తుందని విశ్వసిద్దాం.

ఈ కార్యక్రమాల్నీ, వివిధ బాధ్యతల వితరణను అతిసమర్ధవంతంగా ప్లాన్ చేసిన డా. జోసఫ్ పాతూరి గార్కి ప్రత్యేక వందనాలు. జీటీసీయెమ్ పరిచర్యను ఆశీర్వదిస్తోన్న దేవునికి వందనాలు.

వచ్చే నెలలో మరోమారు కలసికొనే వరకు ఒకరినిమిత్తం ఒకరం ప్రార్ధించుకొందాం.
దేవుని కృప మీకు తోడైయుండి ఆశీర్వదించును గాక.

**ప్రియనాథ్ రూఫస్,** ఎక్సెక్యూటివ్ డిరెక్టర్

ఫోన్ : 094949 08413, 098489 78222 ఈ మెయిల్ : rufus1410@gmail.com
**జి.టి.సి.ఎం. అడ్రస్ :** 104, బ్లాక్-ఎ, సప్తగిరి బృందావనం అపార్టుమెంట్, మాస్టర్‌మైండ్స్ ఎదురు, నల్లపాడు మెయిన్‌రోడ్, నల్లపాడు, గుంటూరు-522 005
మేనేజర్: 098660 83001, ఆఫీస్ అసిస్టెంట్: 099087 87745. Website: www.gtcm.org